

ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

## ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు

**అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్**

టేక్మాల్, నవంబర్ 3: ప్రజారంజకంగా పాలన కొనసాగించడంతోనే ప్రజలు బీఆర్ఎస్ వైపు నిలుస్తున్నారని అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామ గౌడ సంఘం కార్యదర్శి ప్రతాప్‌గౌడ్, మాజీ వార్డు మెంబర్ కొటంగారి సాయిలు, కాంగ్రెస్ కార్యకర్తలు వీరయ్య, భవానీరాములు, గంగయ్య, కాసాల జంగయ్య, కుమ్మరి సత్యనారాయణ, కోటంగారి లక్ష్మయ్య, అందోల్ నాగమ్మ, భవానీ, లచ్చమ్మ, కాసాల నాగయ్య, కొడుపాక కిషన్, కంకర మల్లేశం, మహేశ్, మర్పల్లి మల్లేశం, గంగమొల్ల వీరయ్య, రాములు, కొడుపాక పెంటమ్మ, దానంపల్లి సుశీల తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యేవెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అవినాశ్, సర్పంచ్ స్వరూపాదశరథ్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, పార్టీ గ్రామాధ్యక్షుడు ఈశ్వరప్ప, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పల్లెపల్లెనా ప్రచారం..**

అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు పార్టీ మండల నాయకులు పల్లెల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప ఆధ్వర్యంలో ఎక్లాస్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి క్రాంతి కిరణ్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి సుప్రజాభాస్కర్, మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్ధయ్య, నాయకులు రవి, సుధాకర్, మహేందర్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ఎక్లాస్‌పూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల నాయకులు

# బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం పక్కా

**సునీతాలక్ష్మారెడ్డికి భారీ మెజార్టీ అందించాలి**
**నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**
**పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికే ప్రజలు ఆశీర్వదించాలి**
**బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి**

కౌడిపల్లి, నవంబర్ 3: రాష్ట్రంలో మరో మారు సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం పక్కా అని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కౌడిపల్లి మండలం తునికి, హరిచంద్‌తండా, దేవులతండా, ముత్రాజ్‌పల్లి, అర్జున్‌తండా, రాజిపేట, వెంకటాపూర్, జాజితండా, కుషన్‌గడ్డతండా, తిమ్మాపూర్, వెంకట్‌రావుపేట, రాయిలాపూర్, నాగ్‌సానిపల్లి గ్రామాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా తునికి నల్లపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా పనిచేసి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించి ప్రజల మెప్పు పొందారని, బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం పక్కా అని అన్నారు. బీఆర్ఎస్ తరుపున నర్సాపూర్ నియోజకవర్గం నుంచి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్‌కు గిఫ్ట్ ఇద్దామని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ నిరంతరం శ్రమిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా తనకు మీ మద్దతు ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి తనకు భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. అనంతరం మండల పరిధిలోని కొట్టాల గ్రామ మాజీ సర్పంచ్ బెంది రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు వారి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో-ఆప్షన్ మన్సూర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు చిలుముల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ రాజునాయక్, జడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, డీసీసీబీ డైరెక్టర్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, మాజీ ఎంపీపీ చిలుముల పద్మానర్సింహారెడ్డి, మహ్మద్‌నగర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిలుముల చిన్నచిందంరెడ్డి, ఆయా గ్రామాల సర్పం



ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు



తునికి నల్లపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి



వెల్దుర్తి: బీఆర్ఎస్‌లో చేరిన వారితో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

చిలిపిచెడ్/ వెల్దుర్తి, నవంబర్ 3: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. చిలిపిచెడ్ మండల పరిధిలోని బద్రియ తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 50 మంది బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గానాయక్, కున్య నాయక్, చిట్కుల్ మాజీ ఎంపీటీసీ నారాగౌడ్, చిట్కుల్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి సమీక్షంలో పార్టీ చేరారు. వెల్దుర్తి మండలం బస్వాపూర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాములుతోపాటు మరికొంత మంది నాయకులు, కార్యకర్తలు జడ్పీటీసీ రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సునీతాలక్ష్మారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బద్రి తండాలో పార్టీలో చేరిన కార్యకర్తలు గోవింద్, సోమ్లానాయక్, మాజ్యానాయక్, గణేశ్, లాల్యానాయక్, దుర్గానాయక్, రమేశ్, పాండ్యానాయక్, బస్వాపూర్ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, నాయకులు పడిగె నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, ఊదండపురం నర్సింలు ఉన్నారు.

# మీ ఆడబిడ్డను.. ఆశీర్వదించండి

**అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి**
**60 ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసింది?**
**మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి**

చిన్నశంకరంపేట, నవంబర్ 3: రైతుబంధును అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఖాజాపూర్ గిరిజన తండా, రామాయపల్లి, ఖాజాపూర్, కుమ్మరిపల్లి, శాలిపేట, చెన్నాయపల్లి, వెంకటరావుపల్లి, మడూర్ గ్రామాల్లో పద్మాదేవేందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. డప్పుచప్పుళ్ల, బోనాలు, మంగళహారతులు పట్టి, బొట్టు పెట్టి, పటాకులు కాలుస్తూ స్వాగతం పలికారు. రామాయపల్లిలో గొల్లకుర్మలు గొంగడి కప్పి, గొర్రె పిల్లను బహూకరించారు. ఖాజాపూర్ గిరిజన తండాలో గిరిజన మహిళలతో నృత్యం చేశారు. ప్రచారంలో భాగంగా మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుబంధును అడ్డుకుంటున్న కాంగ్రెస్‌కు ఎన్నికల్లో ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 60 ఏండ్లల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు కష్టాలను కొనితెచ్చుకున్న వాళ్లమవుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీల నాయకులు చెప్పే మాయమాటలు విని మోసపోవద్దన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి హన్మంతరావు మెదక్ నియోజకవర్గ ప్రజలకు ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలకు 13 ఏండ్లు దూరముండి ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడిగితే ఎలా వేస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆడబిడ్డగా మరోసారి మీ ముందుకు వస్తున్నానని, భారీ మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు, జడ్పీటీసీ పట్లోరి మాధవి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రమణ, మండల ఇన్‌చార్జి రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి బండారు స్వామి, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు పూలపల్లి యాదగిరియాదవ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శివకుమార్, సర్పంచ్‌లు, జంకు బాయి, కుంట నాగలక్ష్మి, సాయం పోచయ్య, రాజమణిలక్ష్మీపతి, నర్సమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్‌యాదవ్, రమేశ్, ఎంపీటీసీలు యాదగిరి, ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కుమార్ గౌడ్, ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీను, సుధాకర్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట్ మండలం రామయ్యపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి







శాలిపేటలో ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు, గ్రామస్తులు, అభ్యర్థికి బొట్టుపెడుతున్న మహిళలు, చినారులతో ఎమ్మెల్యే

## సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీని కానుకగా ఇవ్వాలి

**మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, రాష్ట్ర కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి**

మనోహరాబాద్, నవంబర్ 3: నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన సీఎం కేసీఆర్‌కు గజ్వేల్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీని కానుకగా ఇవ్వాలని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచారంలో కేసీఆర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, కేసీఆర్ సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్‌లు నరేందర్‌రెడ్డి, నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేశ్ ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు రాహుల్‌రెడ్డి, నాయకులు మంగ్యానాయక్, నర్సింహాగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్ ముదిరాజ్, సుధాకర్‌రెడ్డి, ఉదయ్‌రంజన్‌గౌడ్, వీరేశ్, శివశంకర్, ప్రేమ్, యాదగిరి, విఠల్, మహేశ్, నందు, భిక్షపతి, సాయిరాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కూచారంలో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి